01ATP19F_01ATP19F.qxd 19-12-2023 PM 11:00 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 20 డిసెంబర్ 2023 పేజీలు : 04

ప్రత్యేక ఓటరు జాబితా రూపొందించాలి

- ఫామ్-6,7,8 క్లెయిమ్స్, అభ్యంతరాలు ఒకటికి రెండుసార్లు పరిశీలన చేయాలి
- జిల్లా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్‌రెడ్డి
- దరఖాస్తులను ర్యాండమ్‌గా పరిశీలన చేశాం
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఓటరు జాబితాను అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్‌రెడ్డి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా వివిధ అంశాలపై ఈఆర్‌ఒలతో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో కలిసి రెండవసారి జిల్లాకు వచ్చిన ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ డి.మురళీధర్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ రోల్ అబ్జర్వర్ ఫామ్-6,7,8 దరఖాస్తులను ర్యాండమ్‌గా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫామ్-6,7,8 క్లెయిమ్స్, అభ్యంతరాలకు సంబంధించి ఒకటికి రెండుమార్లు పరిశీలన చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోను ఈఆర్‌ఒలు, ఏఈఆర్‌ఒల స్థాయిలోనే ఫామ్-6,7,8 దరఖాస్తుల పరిశీలన జరగాలన్నారు. ఆయా దరఖాస్తులను క్షుణ్ణంగా విచారణ చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల విచారణలో తూచా తప్పకుండా ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటించాలన్నారు. నియోజకవర్గం వారిగా 2 శాతం మిగతా 4 లో...

నీటి విడుదలకు అడ్డంకి నీవు కాదా.. పయ్యావుల కేశవ్..

- రైతుల జీవితాలలో చెలగాటం ఆడవద్దు.. - నీటి లెక్కలు నీకు తెలుసా..
- రైతులను ఆదుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నాం.. - పయ్యావుల కేశవ్‌పై విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం

అనంతపురం సిటీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో పంటలు ఎండిపోతున్న రైతులకు నీటిని అందించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకుంటున్నది నీవు కాదా పయ్యావుల కేశవ్ అని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా వైకాపా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడతూ.. జిబిసి ఆయకట్టు కింద 30వేల ఎకరాలలో రైతులు పంటలు సాగు చేశారన్నారు. ఈ నెల చివరి వరకు హంద్రీనీవాకు నీళ్లు వస్తాయన్నారు. జిబిసి ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంటలు ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకునేందుకు విశ్వప్రయత్నం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

చేస్తున్నామన్నారు. ప్రభుత్వంకూడా అధికారికంగా నీటిని అందించే అవకాశం లేనప్పటికీ అధికారులను ఒప్పించి అనధికారికంగానైనా రైతులకు నీటిని అందించే ప్రయత్నం చేపట్టామన్నారు. నీటిని అందించే చివరి క్షణంలో పయ్యావుల కేశవ్ టిడిపి నాయకుల ద్వారా వాటిని అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. 10 కిలోమీటర్ల దూరంలో పయ్యావుల కేశవ్ నీటిని అడ్డుకుని తిరిగి నీరు విడుదల చేయాలని మరో ప్రాంత రైతులతో కలిసి రోడ్డెక్కి ధర్నాలు చేశారని విమర్శించారు. గ్రామాల మధ్య, రైతుల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం పయ్యావుల కేశవ్ చేస్తున్నారని ఆరోపించారు. తన స్వార్థ రాజకీయం కోసం నీటి విషయంలో కుట్ర మిగతా 4 లో...

సాగు నీటికై కదం తొక్కిన రైతులు..!

- ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో 42వ జాతీయ రహదారి దిగ్బంధనం
- నీళ్ళన్నా ఇవ్వండి లేదా నీటి తరలింపుకు అనుమతులైనా ఇవ్వాలన్న ఎమ్మెల్యే
- ఎవరికీ నష్టం లేకుండా కేవలం 2 రోజుల్లో జీబీసీ ఆయకట్టుకు నీరిస్తానని వెల్లడి
- 26వేల ఎకరాల్లో 300 కోట్ల పంటలకు నష్టం జరుగుతోంది స్పందించాలని వినతి
- పుంగనూరు మంత్రి రాజకీయ లబ్దికోసం వృధాగా నీటిని తరలిస్తున్నారని ఆక్షేపణ
- జిల్లాలో వైఎస్సార్‌సీపీ నాయకులు నోరుచచ్చినట్లు చూస్తూ ఉంటున్నారని విమర్శ
- వారం రోజుల్లో ఒక్కతడి నీరివ్వకుంటే రైతుల ఉసురు తగలకమానదని వ్యాఖ్య
- ఎవరు నీరిచ్చినా సన్మానిస్తానన్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్
- రైతుల ఆందోళనకు మద్దతునిచ్చిన తెలుగుదేశం, జనసేన, సీపీఐ పార్టీలు

రైతులతో కలిసి రోడ్డుపై బైటాయించిన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

కంటికి రెప్పలా కాపాడుకొంటూ వచ్చిన మిరప తదితర పంటలు నోటి కందే సమయంలో నీరులేక కళ్ళముందరే ఎండుతుంటే చూస్తూ ఉండలేక కడపు మండిన జీబీసీ ఆయకట్టు రైతులు సాగునీటి కోసం కదం తొక్కారు. మంగళవారం ఉదయం ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంవద్ద అనంతపురం- బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిని దిగ్బంధించి ఆందోళనతో హోరెత్తించారు. రైతుల ఆందోళనకు టీడీపీ, జనసేన, సీపీఐ పార్టీలు మద్దతునివ్వగా హంద్రీనీవా నీటిని జీబీసీకు మళ్లించి పంటలను కాపాడేంతవరకు కదిలేది లేదని ఏకధాటిగా 3 గంటలపాటు భీష్మించారు. దీంతో కిలోమీటర్ల కొద్ది ట్రాఫిక్ స్తంభించి పోయింది. వివరాల్లోకి వెళితే... జీబీసీకు సాగునీటికై జాతీయ రహదారి దిగ్బంధనం సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కష్టాన్ని గుర్తించకుండా ఉదాశీనంగా వ్యవహరించడం దారుణమన్నారు. నీళ్లివ్వడానికి చొరవ చూపకుండా రైతుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా అధికార పార్టీ నాయకులు నీచ రాజకీయం చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వానికి చేతనైతే ఆయకట్టుకు నీరివ్వాలని లేదా మాచేతకాదని తప్పుకుని మాకు అనుమతు లిస్తే కేవలం రెండు రోజుల్లోనే ఏ ప్రాంత రైతులకు నష్టం జరుగకుండా జీబీసీ ఆయకట్టుకు నీరిచ్చి పంటలను కాపాడి చూపుతానని స్పష్టం చేశారు. గత 20 నుండి 25 సంవత్సరాలుగా జిల్లాలోనే అత్యధికంగా బీజీసీ కిందే మిరప సాగవుతోందన్నారు. ప్రస్తుతం జీబీసీ కింద 26వేల ఎకరాల్లో 300 కోట్ల రూపాయల పంట ఉందన్నారు. హెచ్‌ఎల్‌సీకు గత నెల 26వ తేదీ నాటికే నీరు ఆగిపోగా అదృష్టం కొద్ది 31వరకు కాలువలో నీళ్లొచ్చాయన్నారు. ఇప్పటికి పంటలకు నీరులేక 20 రోజులు గడుస్తోందని వారం రోజుల్లో ఒక్క తడి నీరు ఇవ్వకపోతే పెట్టుబడులతోపాటు దిగుబడులను రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. అందరూ చిన్న, సన్నకారు రైతులేనని ప్రభుత్వం వారిపై దయ చూపాలన్నారు. పుంగనూరు మంత్రి తన రాజకీయ అవసరాల కోసం ఇక్కడ పంటలను ఎండబెట్టి తన నియోజకవర్గానికి నీరు తీసుకెళుతున్నారని అయినా జిల్లాలో వైఎస్సార్‌సీపీ నాయకులు నోరుచచ్చినోళ్ళు మాదిరి చూస్తూ ఊరికే ఉంటున్నారన్నారు. ఇప్పటికైనా నోరు తెరవకపోతే ఇంత మంది రైతుల ఉసురు తగలక మానదన్నారు. 2016లో ఇదే పరిస్థితి వచ్చినపుడు హంద్రీనీవా నీటిని జీబీసీకు మళ్లించి వేల ఎకరాల్లో పంటలను కాపాడానన్నారు. నాడు కూడా నీటి మళ్లింపు టెక్నికల్‌గా సాధ్యం కాదని హంద్రీనీవా అధికారులు చెప్పగా ప్రైవేటు ఇంజనీర్లను రప్పించుకొని సర్వే చేయించి 7కిలో మీటర్లు కాలువను పునరుద్ధరించి మరో 7కిలో మీటర్లు రైతుల కాళ్ళు కడుపులు పట్టుకొని వంక ద్వారా నీటిని తీసుకెళ్లామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుల మాదిరి తనకు రాజకీయం అవసరంలేదని నీళ్ళను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చినా, లేదా విశ్వేశ్వరరెడ్డి ఇచ్చినా వారికి షాలువాలుకప్పి సన్మానించి కృతజ్ఞతలు చెబుతానన్నారు. ప్రస్తుతం హంద్రీనీవా డీ2 డిస్ట్రిబ్యూటరీ ద్వారా కేవలం 30 క్యూసెక్కుల నీరు మిగతా 4 లో...

ఆయకట్టు రైతులనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్

ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను అరెస్టుచేసి తరలిస్తున్న పోలీసులు

హంద్రీనీవా ఇఇ రామక్రిష్ణారెడ్డికు నీరివ్వమని చేతులెత్తి మొక్కుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

నూతన సంవత్సర (2024) పిజెఆర్ ట్రస్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నారా చంద్రబాబునాయుడు

- 2010వ సంవత్సరం నుంచి చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలకు పిజెఆర్‌ను అభినందించిన సిబిఎన్

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళశారం ఆయన స్వగృహంలో గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి పిజెఆర్ ట్రస్టు క్యాలెండర్‌ను టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నారా చంద్రబాబునాయుడు 2010వ సంవత్సరం నుంచి చేసిన నిరంతర సేవా కార్యక్రమాలు బాగున్నాయని పెరుమాళ్ల జీవానందరెడ్డిని అభినందించి అలాగే సేవా కార్యక్రమాలు పార్టీ కార్యక్రమాలు చేసుకుంటూ వెళ్లండి మీకు నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ట్రస్టు ఆధ్వర్యంలో క్యాలెండర్‌లు పంపిణీ చేస్తున్నామని అందులో భాగంగా మొదట నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌కి చేసిన అభివృద్ధి మధ్యలో క్యాలెండర్ నెల తెలుగుదేశం పార్టీ ఇస్తున్న హామీలు తరువాత పిజెఆర్ ట్రస్టు సేవా కార్యక్రమాలు పామిడి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రులలో అన్నదాన కార్యక్రమం, ఉ చిత బస్సులు ఉచిత అంబులెన్స్, కైలాస రథం, మినరల్ వాటర్ ట్యాంకులు, 2వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గార్మెంట్ ఇండస్ట్రీస్, ప్రజల పక్షాన నిలబడి అక్రమ ఇసుక రవాణాని నిలిపివేయడం, నూతన ఆలయాలకు ఆలయ మరమ్మత్తులకు కుల మతాలకు అతీతంగా విరాళాలు అందజేయడం, సిసి రోడ్డు బ్రిడ్జి నిర్మాణం, క్రీడాకారులకు చేయూత, యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ, గ్రంథాలయాలు, విద్య వైద్యం కోసం నిరంతరం అనేక సహాయాలు, ట్రైసైకిళ్లు పంపిణీ, అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యం కోసం సహాయాలు, నూతన వధూవరులకు పెళ్లి దుస్తులు తాళిబొట్టు మెట్టెలు, వితంతు మహిళలకు కుట్టు మిషన్లు, పాత్రికేయులకు క్రికెట్ కిట్లు పంపిణీ, మహా పుణ్యక్షేత్రం శ్రీకైలాసం ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అనేక సేవా కార్యక్రమాలతోపాటు తేదేపా కార్యక్రమాలు ఏర్పాటు చేసి 2024 మిగతా 4 లో...

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నారా చంద్రబాబునాయుడు

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయండి

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయిజిల్లాలో కుష్టు నిర్మూలనకు కృషి చేయాలని ఇంటిటా సర్వే నిర్వహించి పట్టిష్టంగా కార్యక్రమాన్ని అమలు పరచాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించి జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఈ నెల 27వ తేది నుండి జనవరి 12వ తేది వరకు జిల్లాలో కుష్టువ్యాధి గుర్తింపు సర్వేలో భాగంగా పనులనుప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు. ఆడవారిలోకుష్టు వా యధిని ఆశావర్కర్లు, మగవారిలో కుష్టు వ్యాధిని వాలంటీర్లు గుర్తించే బాధ్యతలు తీసుకోవాలన్నారు. రానున్న జనవరి మాసంలో జిల్లా ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించి ఇంటిటా సర్వే కార్యక్రమం అడ్డురాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు మొదలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి హాస్టల్లలో ముందస్తుగా షెడ్యుల్ తయారు చేసుకొని కొత్తకేసులను గుర్తించాలని, జిల్లాలో పునరావాసకేంద్రాలు ఏవైనా ఉన్నాయా? అని సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. అనంతరం డిఎంహెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని దర్శనమల, తాడిమర్రి, ఎస్‌పికుంట, రెడ్డిపల్లి, కదిరిఅర్బన్, ధర్మవరం అర్బన్, బత్తలపల్లి, పరిగి, గుడిబండ, కల్లుమర్రి, చౌలూరు, చిలమత్తూరు ప్రాంతాలలో వ్యాధి ఒక శాతం కంటే ఎక్కువగా సంక్రమించినట్లు నమోదు కాబడిందన్నారు. ఈ యేడాది ఏప్రిల్ 1వ తేది నుండి నేటి వరకు 100 కొత్తకేసులు గుర్తించి నమోదు చేశామని, రోగులందరికీ కూడా క్రమం తప్పకుండా వైద్యచికిత్సలు నిర్వహిస్తూ మందులను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తున్నాట్లు తెలియజేశారు. ఈ వ్యాధికి వయస్సుతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిపిఎంఓ డా.కుళ్ళాయి నాయక్, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, డా.రఘురాం రెడ్డి, (ఆర్‌డిటి బత్తలపల్లి), డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్లు వెంకటరమణ, రెడ్డికుమార్ రెడ్డి, జిల్లా ప్రజా ఆరోగ్య అధికారి వీరమ్మ, డెమో బాబాఫక్రొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పెనుకొండ వైసీపీలో టెన్షన్.. టెన్షన్..

- ఎమ్మెల్యే శంకర్ నారాయణను విజయవాడకు రమ్మని పార్టీ నుంచి పిలుపు - పార్టీ ముఖ్యులతో సమాలోచనలు
- టికెట్టు ఎవరికి దక్కేను.. - పరిశీలనలో బోయ మురళీ కృష్ణ, పొగాకు రామచంద్ర పేర్లు

అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో

పెనుకొండ రాజకీయం చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఎన్నికల్లో పెనుకొండ నుంచి వైసీపీ తరుపున ఎవరిని బరిలోకి దింపుతారన్నది హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు దేశం పార్టీ నుంచి పెనుకొండ స్థానానికి బికె.పార్థసారథి పేరు దాదాపు ఖరారైందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్న నేపథ్యంలో ఆ స్థానానికి వైసీపీ తరుపున ఎవరిని బరిలోకి దింపుతారో నన్నది టిడిపి, వైసీపీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సోమవారం రోజు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కార్యాలయం నుంచి పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పిలుపు వచ్చింది. సోమవారం నుంచి విజయవాడలో శంకర్‌నారాయణ మకాం వేశారు. సోమ, మంగళవారాల్లో పార్టీ ముఖ్యులతో చర్చలు జరగలేదని, ఇంకా కొలిక్కి రావాల్సి ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైసీపీ తరుపున శంకర్‌నారాయణ పేరు దాదాపు ఖరారైనట్లేనని శంకర్‌నారాయణ మద్దతు దారులు చెబుతున్నారు. ఆ మేరకు శంకర్‌నారాయణ మద్దతు దారులకు సంబంధించిన వాట్సాప్ గ్రూపుల్లో కూడా మంగళవారం పెట్టినట్లు తెలియవచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లాకు వైసీపీ తరుపున పెనుకొండ ఎమ్మెల్యేగా ఉన్న శంకర్ నారాయణ ప్రస్తుతం పెనుకొండ టికెట్టే ఆశిస్తున్నారు. నాలుగు నెలల క్రిందట హిందూపురం ఎంపిగా వెళ్లేందుకు సిద్దంగా ఉండని, వైసీపీ రీజనల్ ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేకు చెప్పారు. అయితే తాను పెనుకొండ నుంచే పోటీ చేస్తానని సీఎం సార్‌ని ఒప్పిస్తానని ఎమ్మెల్యే శంకర్‌నారాయణ చెబుతూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో శంకర్‌నా రాయణను వైసీపీ అధిష్టాన వర్గం విజయవాడకు పిలిపించింది. ఆయనకు ఏం చెప్పి పంపిస్తారో వేచి చూడాలి. పెనుకొండ నుంచి వైసీపీ టికెట్టును ఆశిస్తున్న వారిలో బోయ మురళీ కృష్ణ, పొగాకు రామచంద్ర, రమాకాంత్‌రెడ్డి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. బోయ మురళీ కృష్ణ, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో ఒక ఉన్నత పోలీస్ అధికారికి సమీప బంధువు, రొద్దం మండలం దంచెపల్లి వద్ద మురళీ కృష్ణ ఒక ఆలయాన్ని కూడా కట్టించినట్లు తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఓటిసి సెల్‌లో పని చేసి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నట్లు తెలియవచ్చింది. పెనుకొండ మండలం అమ్మవారి పల్లికి చెందిన పొగాకు రామచంద్ర కూడా టికెట్ ఆశిస్తున్నారు. వాల్మీకి సామాజిక రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్‌గా పొగాకు రామచంద్రను వైసీపీ అధిష్టాన వర్గం గతంలో నియమించిం ది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండ లతో వాల్మీకి కారో ప్రేషన్ ఛైర్మన్ అయ్యారు. అదే విధంగా సోమందేపల్లి మండలానికి చెందిన రమాకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి.రమణారెడ్డి సోదరి సానే ఉమాదేవిలు కూడా టికెట్టు ఆశిస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ప్రస్తుతం వైసీపీ అధిష్టానం వద్ద మాలగుండ్ల శంకర్‌నారాయణ, బోయ మురళీకృష్ణ, పొగాకు రామచంద్ర పేర్లు ప్రముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ మళ్లీ టికెట్ తెచ్చుకుని ఎన్నికల బరిలో దిగాలని తహతహలాడుతున్నారు. మాలగుండ్ల శంకర్ నారాయణ ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో వేచి చూడాలి. ఇదే సమయంలో మాలగుండ్ల శంకర్‌నారాయణ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసే ముందుగా ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు టిడిపిలోకి వెళ్లే అవకాశం ఉందని అలాంటి వారితో వైసీపీ పార్టీ ముఖ్యులు సమావేశం ఏర్పాటు చేసి మమేము మీకు అండగా ఉంటామని చెప్పిన మిగతా 4 లో...

ఎమ్మెల్యే శంకర్ నారాయణ

మురళీకృష్ణ

పొగాకు రామచంద్ర

ప్రభుత్వానికి అంగన్‌వాడీ మహిళల శాపం తప్పదు

- జగన్‌రెడ్డి అంగన్‌వాడీల ఆవేదన కనిపించడం లేదా - అంగన్‌వాడీలతో పెట్టుకున్నావ్.. నీ ప్రభుత్వం కూలక తప్పదు
- నాలుగున్నరేళ్లలో కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచావు - అంగన్‌వాడీల సమ్మెలో మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత , నిరసన వ్యక్తం చేస్తున్న పరిటాల సునీత, అంగన్‌వాడీ వర్కర్లు

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వానికి అంగన్‌వాడీ మహిళల శాపం తగలక తప్పదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గత ఎనిమిది రోజులుగా సమ్మె బాటలో ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు మంగళవారం, ఆమె మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా, రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేస్తుండగా పరిటాల సునీత, కలిసి తన మద్దతు తెలిపారు. మీ పోరాటంలో చివరి వరకు తెలుగుదేశం పార్టీ కలిసి ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అంగన్‌వాడీలకు కేవలం 4200 మాత్రమే వేతనం ఉండేదని, కానీ చంద్రబాబు ఏకంగా 10500కు ఆ వేతనాన్ని పెంచారని గుర్తు చేశారు. అలాగే ఆయాలకు 3వేలు ఉండగా 6వేలు పెంచారన్నారు. కానీ సీఎం జగన్ నాలుగున్నరేళ్లలో కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. ఎన్నికల ముందు తెలంగాణ కంటే 1000 రూపాయలు అదనంగా ఇస్తామని చెప్పిన జగన్‌వారిని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఇచ్చిన హామీలు అడుగుతుంటే అంగన్‌వాడీల సమ్మెను అణిచివేసే ప్రభుత్వం చేస్తున్నారన్నారు. 8 రోజులైనా వారితో చర్చలకు జరపకుండా సచివాలయ సిబ్బంది ఇతర ఉద్యోగులతో అంగన్‌వాడీ కేంద్రాలు తెరిపిస్తున్నారని మండిపడ్డారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మిగతా 4 లో...

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని వినూత్న రీతిలో నిరసన

కుందుర్పి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమ స్యలను పరిష్కరిం చాలని 8వ రోజులు నుంచి సమ్మె చేస్తు న్నారని, కానీ ప్రభు త్వం పట్టించుకోక పోవ డం చాలా దారుణంమ ని సిఐటియు నాయకు రాలు రమాదేవి ఆగ్రహించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలంలోస్థానిక తహశీల్దారు కార్యాలయం పక్కన సమస్యల పరిష్కారానికి కోరుతూ చేపట్టిన సమ్మె అంగన్‌వాడీ పోరాటం 8 రోజులుకు కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు, రమాదేవి మీడియాతో మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు వేతనం పెంచుతామని, గ్రాట్యూటీ అమలు చేస్తామని కార్యకర్తలకు ఇచ్చిన హామీ మాట ఆచరణలో మాట తిప్పి మడమ తిప్పారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు వేతనం పెంచాలని, ఏపి సీఎం తెలంగాణ రాష్ట్రంలో కన్నా అంగన్‌వాడీ కార్యకర్తలకు 1000 అదనంగా ఇస్తానని మాట ఇచ్చారన్నారు.

టిడిపి సీనియర్ కార్యకర్త మృతి.. నివాళులు అర్పించిన ఉన్నం

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

మండలంలోని గరుడాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త గంగాధర్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి భౌతిక కాయానికి మాజీ శాసనసభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో లక్ష్మణమూర్తి, డిష్ హనుమంతరాయుడు, చన్నమల్ల, రమేష్, హనుమంతు, జలేంద్ర తదితరులు ఉన్నారు.

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పట్ల అవగాహన ఉండాలి

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

మాట్లాడుతున్న కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం పట్ల అవగాహన ఉండాలని 2019 అందరూ వినియోగించుకోవాలని అనంతపురం జిల్లా కనూ జ్మర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్ చల్లా కిషోర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం డిగ్రీ బాలుర వసతి గృహంలో ఏర్పాటు చేసిన కనూ స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ కార్యక్రమంలో డైరెక్టర్ చల్లా కిషోర్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1986 డిసెంబర్ 24వ తేదిన పార్లమెంట్‌లో చట్టం ఆమోదించబడింది. వస్తువులు విక్రయించు వారందరు వినియోగదారులే కొన్ని వస్తువులలో నాణ్యత ఉందో లేదో, కల్తీ ఉందేమోనని తెలుసుకోవాలి, ఎమ్మార్పి రేటు చూడాలి, మ్యాన్పాక్చరింగ్ డేట్ చూడాలి, ఎక్స్‌పైర్ డేట్ చూసి కొనాలి, ప్రతి దానికి బిల్లు, రసీదు తీసుకొంటే వస్తు లోపం ఉంటే అది ఏదైనా కన్స్యూమర్ కోర్టులో కేసు ఫైల్ ఉచితంగా చేసుకోవచ్చని తెలిపారు.

Iవ తేదిన జీతాలను చెల్లించండి- ఏపిటిఎఫ్

శెట్టూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

వినతిపత్రాలను అందజేస్తున్న దృశ్యాలు

మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల సమస్యల పట్ల సంబంధిత మండల విద్యాధికారి వి.శ్రీధర్‌ని ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ సంప్రదించడం జరిగింది. నేటి పరిస్థితులలో 10వ తేది వస్తున్న జీతాలు పడకపోవడంతో బ్యాంకు ఈఎంఐలు, కుటుంబ పోషణ ఇబ్బందుల దృష్ట్యా ప్రతి నెల ఒకటవ తేదిన జీతాలను పొందేలా కృషి చేయాలని కోరడం జరిగింది. మండలంలోని ఏకోపాధ్యాయ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని, మినిమం టైమ్ స్కేల్ ఉపాధ్యాయుల జీత భత్యాలు సకాలంలో అందేలా చూడాలని, నూతనంగా ఉ పాధ్యాయ వృత్తిలోకి చేరిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. పై సమస్యలను పరిష్కారం చేయుటకు తమ వంతు కృషి తప్పకుండా చేస్తామని తెలియజేయడం జరిగింది. అలాగే రేపటి నుంచి జరిగే ఎంఆర్స్ సిబ్బంది సమ్మెకు ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ శెట్టూరు మండల శాఖ అధ్యక్షులు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దాసరి మురళీలు, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు కృష్ణ, కోశాధికారి చంద్రశేఖర్, నాయకులు కృష్ణకుమార్, బషీర్, మల్లికార్జున, భాగ్యవతి, ఉమా మహేష్, ఉష, సునీతమ్మ, సుజాతమ్మ, వేదవతి తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరిభాధ్యత-ఎంపిడీఓ దాసానాయక్

బ్రహ్మసముద్రం డిశంబర్ 19 ప్రభాతవార్త,

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిడీఓ దాసానాయక్

బాల్యవివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరిభాధ్యత అని ఎంపిడీఓ దాసానాక్ అన్నారు. మండలంలోని వేపులపర్తి జడ్‌పి హైస్కూల్‌లో బాలికలతో బాల్యవివాహాలు మంచి స్పంర్శ చెడుస్పర్శ విధ్యార్థలకు అర్‌డీటి,శిశుసంక్షేమశాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో భాగంగా విధ్యార్థులకు ఐసిడియస్ సీడిపిఓ లక్ష్మీప్రసన్న, ఎంఈఓ క్రిష్ణానాయక్,అర్‌డీటి సెక్టార్ టీం లీడర్ అదినారాయణ, సూపర్‌వైజర్ రామాంజినమ్మ తదితరులు విధ్యార్థులకు లఘుచిత్రాలతో అవగాహన కల్పించారు అనంతరం విధ్యార్థులు అడపిల్లలు సమాజంలో ఎదుర్కోంటున్న కష్టాలను విధ్యార్థులకు వివరించి బాల్యవివాహాలను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులతో బ్యావివాహాలకు పాల్పడితే అవగాహన కలిగి బాల్యవివాహాలను అరికట్టాలని వివరించారు.అనంతరం వేపులపర్తి గ్రామంలో అంగన్‌వాడి సెంటర్ తాళాలు పగలగొట్టి సెంటర్‌లను అచివాలయ సిబ్బందికి అప్పగించారు.మండలంలోని పలు అంగన్‌వాడీలను ఐసిడియస్ అధికారులు స్వాదీనం చేసుకాన్నారు.

సైబర్ నేరగాలపై ఆప్రమత్తంగా ఉండండి....

బొమ్మనహాళ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఆంజినేయులు

సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా ఫోన్లు చేస్తూ సొమ్ము దోచుకుంటారని అలాంటి వారిపై ప్రభుత్వం ఉంటూ ఓటిపిలు చెప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారి మాయమాటలకు పడిపోకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ఆంజినేయులు పేర్కొన్నారు. మండలంలో మంగళవారం దర్గాహోన్నూరు, లింగదహాళ్, కృష్ణాపురం తదితర గ్రామాల్లో ఎస్సై పర్యటించి గ్రామ ప్రజలతో మాట్లాడారు. గ్రామాలలో కక్షలు, కార్పన్యాలకు పోకుండా జాగ్రత్తగా తమ పనులు తాము చేసుకుంటూ ఉండాలని భూతగాదాలు, డబ్బు, కుటుంబ సభ్యులు సమస్యలతో గొడవలకు పోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. బాల్య వివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని, ఇలా చేస్తే వారిపై కేసునమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుమానితులను ఉంటే తమకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు సూచించారు.

అన్నదాన సమితికి పెద్ద బకెట్లు విరాళం అందించిన జీడి గంగాధర్...

కణేకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని చెరువుకట్ట రోడ్డులో వెలసిన అయ్యప్పస్వామి దేవాలయంలో జరిగే నిత్య అన్నదానమునకు గుడి గుండ్ల దాసరి గంగాధర్ శ్రీ అయ్యప్పస్వామి అన్నదాన సమితి కమిటి వారికి అన్నం వడ్డించే పెద్ద రెండు బకెట్లు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తేదీ నుండి జనవరి 9వ తేదీ వరకు 41రోజుల పాటు శ్రీ అయ్యప్పస్వామి అన్నదాన సమితి ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం జరుపబడుతుందన్నారు. దూర ప్రాంతాల నుంచి మాలవేసిన ఏ స్వామి అయినా ఈ అన్నదానములో పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్, కోశాధికారి బూదిగుమ్మ గోపాల్, కోరి శేఖర్, నాగిరెడ్డిపల్లి ప్రసాద్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి కన్వీనర్

కణేకల్లు, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

ఎస్సైని సన్మానిస్తున్న వైసిపి నాయకులు..

మండలానికి నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులను కనేకల్లు మండల కన్వీనర్ అలూరి చిక్కన్న, వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా ఎక్కడైనా సంఘ వ్యతిరేక విధానాలకు పాల్పడిన సంప్రదించాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్షన్ సభ్యులు చిన్న శర్మస్, వైసిపి నాయకులు ముక్బుల్, కవిత, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలు వంటవార్పుతో వినూత్న నిరసన....

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

నిరసన తెలుపుతున్న అంగన్వాడీ కార్యకర్తలు..

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని గత ఎనిమిది రోజులుగా చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం స్పందించకపోవడంతో మంగళవారం అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న శిబిరం వద్ద వంటవార్పు చేసుకుని అక్కడే బోజనం చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. అంగన్వాడీ వర్కర్లు చేపట్టిన సమ్మెను అణిచివేయాలని చేయడం మంచిది కాదని, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు న్యాయమైన కోరికెలకు మద్దతుగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింక వసుంధర, బిజెపి నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు గత ఎనిమిది రోజుల నుండి సమస్యల సాధనకై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నారు. అంగన్వాడీ, వర్కర్లు, హెల్పర్లు విధులు నిర్వహించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా గందరగోల పరిస్థితులు నెలకొన్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడి అంగన్వాడీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.సర్వీసులో ఉండి మృతి చెందిన అంగన్వాడీ కుటుంబాల్లో ఒక్కరి ఉద్యోగం, భీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికిల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించి, వేతనాల్లో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వంతో మోరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించకపోతే మరింత ఉధృతంగా సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకురాళ్లు, ఆయాలు, వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పేలుడు వస్తువులు బహిరంగ వేలం

గుమ్మఘట్ట, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఎస్ఐ ఎ.సునీత

గుమ్మఘట్ట పోలీస్ స్టేషన్‌లో సిఆర్ నెంబర్ 15/2021 కేసులో సీజ్ చేయబడిన 92 రకాల పేలుడు వస్తువులను ఈ నెల 22న మాగ్జిన నెంబర్ 1, కురుగుంట గ్రామం, అనంతపురం రూరల్ మండలం, జిల్లాలో బహిరంగ వేలము వేయబడునని గుమ్మఘట్ట మండలం సబ్ ఇన్స్‌పెక్టర్ ఎ.సునిత తెలిపారు. ఎస్సై సునిత మాట్లాడుతూ.. మాగ్జిన్ లైసెన్స్ గల వారు 30వేలు రూపాయలు ధరావత్తు రుసుమును చెల్లించి వేలములో పాల్గొనవచ్చని దీనికి సంబంధించిన పూర్తి వివరాల మేరకు గుమ్మఘట్ట పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్‌ను సంప్రదించాలని ఎస్సై సునీత తెలిపారు.

యువగళం ముగింపు యాత్రకు తరలివెళ్ళి తెలుగుతమ్ముళ్ళు

కొత్తచెరువు, డిసెంబర్ 19, ప్రభాతవార్త

తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యుగళం పాదయాత్రం ఈ యేడాది జనవరి 27వ తేదిన ప్రారంభంకాగా, 226 రోజులు పాటు 96 నియోజకవర్గంల్లో కొనసాగి 3,130 కిలో మీటర్లు పూర్తి చేసుకుంటున్నది. ఈ సందర్భంగా డిసెంబర్ 20వ తేది బుధవారం రోజున యువగళం పాదయాత్ర విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలోని పోలిపల్లి వద్ద భారీ బహిరంగ సభనిర్వహిస్తుండడంతో తెదేపా, జనసేన పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్ళాయి. ఈ సందర్భంగా కార్యకర్తల సమీకరణకు తెదేపాఆధ్వర్యంలో ప్రత్యేకంగా 7ట్రైన్‌లు వేయగా, శ్రీసత్యసాయి జిల్లా నుండి ధర్మవరం రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక ట్రైన్‌ను బుక్‌చేశారు. ఈసందర్భంగా మాజీమంత్రి పల్లెఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాలను ఊరూర ఏర్పాటుచేసి ధర్మవరం రైల్వేస్టేషన్‌వరకు కార్యకర్తలను తరలించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ట్రైన్‌లో పాదయాత్రకు పెద్ద ఎత్తున జనసేన, తెలుగుదేశం నాయకులు బయలుదేరి వెళ్ళారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

బెలుగుప్ప, డిసెంబర్ 19 ప్రభాతవార్త

వంటావార్పు చేస్తున్న దృశ్యం

కనీస వేతనం 26వేలు పెంచి సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెను మంగళవారం రోజు కూడా కొనసాగించారు. వీరికి మద్దతుగా సిఐటియు నాయకులుమద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు సత్యవతి మాట్లాడుతూ.. మేము చేస్తున్న సమ్మెలకు ప్రభుత్వ స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ కంటే అదనంగా జీతాలు ఇస్తామని హామీలు ఇచ్చిన ఆ హామీని నెరవేర్చడంలో విఫలమయ్యారని, మాట తప్పం మడమ తిప్పం అన్న జగన్ మరిచిపోయి అంగన్‌వాడీలపై కక్ష సాధింపుకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వంటావార్పు

చిలమత్తూరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

వంటావార్పు నిర్వహిస్తున్న దృశ్యం

అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన సమ్మెలో భాగంగా 8వరోజు మంగళవారం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు కనీస వేతనం చెల్లించాలని, ముఖ్యమంత్రి ఎన్నికల ముందు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లిస్తామని, మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లుగా, సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌డేట్ చేస్తామని చెప్పి నాలుగన్నర సంవత్సరాలు అయినా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాతో చర్చించకుండా సచివాలయం ఉద్యోగులతో ఉసిగొలిపి సెంటర్ల తాళాలు పగులగొట్టి తమ ఉద్యమాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్య దోరణి వ్యవహరిస్తోందని తక్షణమే తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, పెండింగ్ డిఎలు, టిఎలు, కారుణ్య నియామకాలు చేపట్టాలని రిటైర్‌మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేష్, లక్ష్మినారాయణ, రామచంద్ర, చందు, అంగన్‌వాడివర్కర్లు, యూనియన్ (సిఐటియు) నాయకులు పద్మావతమ్మ, వనజ, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మండల రెవెన్యూ కార్యాలయం ముందు అంగన్‌వాడీల నిరసన

-అంగన్‌వాడీల నిరసనకు కాంగ్రెస్ మద్దతు

లేపాక్షి, డిసెంబర్ 19 ప్రభాతవార్త

శిబిరం వద్ద భోజనం చేస్తున్న అంగన్‌వాడీలు

మండల కేంద్రమైన లేపాక్షి రెవెన్యూ కార్యాలయం ముందు అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు నిరసన దీక్ష మంగళవారం కూడా కొనసాగించారు. అంగన్‌వాడీల నిరసనకు కాంగ్రెస్ నాయకులు అన్వర్‌బాష, జెబీవుల్లా, ఫజులుల్లలు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు, ఉద్యోగులకు తీరని ద్రోహం చేశారన్నారు. ఎంతో కాలంగా అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తీర్చలేక పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీలకు మన రాష్ట్రం కంటే జీతాలు ఎక్కువగా వున్నాయన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మొండి వైఖరిని విడనాడాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, సిఐటియు, కాంగ్రెస్, సిపిఐ, ఆశావర్కర్లు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు జీవితాలను సర్వనాశనం చేస్తాయి..!

-అవగాహన సదస్సులో సెబ్ సీఐ బి.మారుతిరావు,

వార్త ప్రభావం

ఇంచార్జ్ డీసీపీవో వెంకటేశ్వరి

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సెబ్ సీఐ బి.మారుతీరావు, ఇంచార్జ్ డీసీపీవో వెంకటేశ్వరి దృశ్యాలు

హాజరైన విద్యార్థులు

మత్తు పదార్థాలు జీవితాలను సర్వ నాశనం చేస్తాయని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని వాటికి దూరంగా ఉండాలని ఉరవకొండ సెబ్ సీఐ బి.మారుతిరావు, ఇంచార్జ్ డీసీపీవో వెంకటేశ్వరి అన్నారు. ఈనెల 14వ తేదీన 'వార్త'లో మత్తుకు బాసిసలవుతున్న పసిమొగ్గలు..! అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో ఆయా శాఖల అధికారులు స్పందించారు. మంగళవారం పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పాఠశాల హెచ్ఎం వీరన్న అధ్యక్షత వహించగా బి.మారుతీరావు, వెంకటేశ్వరి మాట్లాడుతూ మద్యం, పొగాకు, గంజాయి, చైనా కేనీ, గుట్కా తదితరాలకు అలవాటు పడితే విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి ఆరోగ్యం చెడిపోయి ఎందుకూ పనికి రాకుండా పోతారన్నారు. మత్తులో ఏం చేస్తున్నారో కూడా తెలియకుండా నేరాలు, ఘోరాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయన్నారు. ఇది జీవితాలకు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదివి తల్లిదండ్రులు నమ్మకాన్ని నిలబెట్టుకునే సమయమని ప్రతి విద్యార్థి దానిపైనే దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాలల పరిరక్షణ చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, డీసీపీయు సీహెచ్ఎల్ 1098 సిబ్బంది సుహాసిని, వెంకటకుమార్, మహిళా పోలీస్ అనిత, హెల్త్ కో ఆర్డినేటర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల వంటావార్పు

హిందూపురం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

వంటావార్పు చేస్తున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీ ఉద్యోగుల నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం 8వ రోజు వంటావార్పు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ అంగన్‌వాడి ఉద్యోగులకు నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని, అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టి నిబంధనలు రూపొందించాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువగా వేతనం ఇస్తామని హామి ఇచ్చి నేడు దానిని అమలు చేయకుండా అంగన్‌వాడి ఉద్యోగుల పట్ల మొండి వైఖరితో వ్యవహరించడం తగదని వారు పేర్కొన్నారు.

ఘనంగా అంబికా లక్ష్మినారాయణ జన్మదినం

హిందూపురం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

అంబికా దంపతులను సత్కరిస్తున్న నాయకులు

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వాల్మీకి సేవాదళ్ అధ్యక్షులు అంబికా లక్ష్మినారాయణ జన్మదిన వేడుకలను మంగళవారం ఆయన స్వగృహంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య అంబికా లక్ష్మినారాయణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి విరాళాన్ని అందచేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ధనరోడ్డులోని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు అంగన్‌వాడీల పిల్లల మద్దతు..!

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

తల్లులకు మద్దతుగా సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీల పిల్లలు

వేతనాల పెంపు, గ్రాట్యుటీ పెంపు తదితర డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు వారి పిల్లలు మద్దతునిచ్చారు. సమ్మె మంగళవారం 8వ రోజు కొనసాగగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సమ్మె శిబిరానికి వచ్చిన అంగన్‌వాడీల పిల్లలు మా తల్లుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు సీపీఎం, సీఐటీయూ నాయకులతో కలిసి పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేదిలేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మోండి పట్టు వదిలి మా ఇబ్బందులను అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.ధనలక్ష్మి, పి.జయలక్ష్మి, వరలక్ష్మి, రంగమ్మ, మస్తానమ్మ, లలిత, హైమావతి, శివజ్యోతి, సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, నాయకులు జి.శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

దేవాంగ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

-ముఖ్య అతిథిగా హాజరైన ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

దేవాంగ సంక్

.ప్రభుత్వ పాఠశాలలకు ట్యాబులు

- మండల విద్యాశాఖ అధికారి ఇ.చంద్రశేఖర్ చేతులు మీదుగాపంపిణీ

కూడేరు, డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అమలు చేస్తున్న ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబులను ఆయా ఉన్నత పనాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. రాష్ట్ర జిల్లా ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు మొదటి విడతలో కూడేరు మండల వ్యాప్తంగా ప్రస్తుతం కేటాయించిన దాదాపు 170 ట్యాబులను కూడేరు ఉన్నత పాఠశాల 89 కమ ఉమ్మరు ఉన్నత పాఠశాలకు 19, కరుట్లపల్లి ఉన్నత పాఠశాల 46, చోళ సముద్రం ఉన్నత పాఠశాల 16 ట్యాబులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకి అందజేయడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి-1 చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 2023 సంవత్సరంకు సంబంధించి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతి విద్యార్థికి ఒక్కొక్కరికి ఒక్కొక్కటి చొప్పున టాబ్ అందజేయాలని తెలియజేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా చేపట్టి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు ఎంతగానో ఉప యోగపడు తుందని డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు బైజూస్ కంటెంట్‌ను నిక్షిప్తం చేయబడి ఉంటుందని ఎప్పటి కప్పుడు గణితం, సైన్స్ సందేహాలను ప్రయోగాలను ట్యాబ్లను ఉపయోగించి చదవడం నేర్చు కోవచ్చ ని అన్నారు. వీటిని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్సి సిబ్బంది పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ట్యాబులు పంపిణీ చేస్తున్న మండల విద్యాశాఖ అధికారి-1

శ్రీ చైతన్య స్కోర్ స్కాలర్‌షిప్ ఎగ్జామ్-2023, విజేతలకు ఎస్‌పి చేతులు మీదుగా రివార్డులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

శ్రీ చైతన్య మేనేజ్‌మెంట్ నిర్వహించిన స్కోర్ స్కాలర్‌షిప్ ఎగ్జామ్-2023, ప్రకటించిన ఫలితాలలో అనంతపురం జిల్లా నుంచి 13 మ ంది విద్యార్థులు, స్కాలర్‌షిప్ రికార్డులను కైవసం చేసుకున్నారని ఎజిఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈసందర్భంగా విజేతలకు అనంతపురం జిల్లా ఎస్‌పి కెకెఎన్ అన్బురాజన్ చేతులు మీదుగా 1,19,000 రూపాయలు విలు వగల చెక్కును విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థిలోనూ అద్భుతమైన నైపుణ్యాలు కలిగి ఉంటాయని, ఆ నైపుణ్యాలను వెలికి తీయడానికి, ఆర్థికంగా చేయూతను అందించడానికి ఇలాంటి పరీక్షలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఎంసిఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి, వారి సర్వతో ముఖాభివృద్ధికి ఆర్థికంగా చేయూ తని ఇవ్వడంలో శ్రీ చైతన్య మేనేజ్‌మెంట్ ఎప్పు డూ ముందు ఉంటుందని, ఇలాంటి అవకాశాలను విద్యార్థులు ఉపయో గించుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ కె.విశ్వనాథ్, సమీనా ఖాన్, కలందర్, తబస్సు, శ్రీదేవి, నారాయణస్వామి, బాబు, ఫిలిప్, నవీన్, కోఆర్డినేటర్స్ రాధాకృష్ణ, తిరుమలేష్, శ్రీనివాస్, నాగభూషణ, డీన్లు, విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎస్పీ అన్బురాజన్

జగనన్న మళ్లీ సిఎం కావాలి

వై ఏపి నీడ్స్ జగన్‌లో మండల కన్వీనర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్,ఎంపిపి,జెడ్‌పిటిసి

అనంతపురం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావాలని మండల కన్వీనర్లు రాధమ్మ ధనుంజయయాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాటీ చెర్ల నాగేశ్వరరెడ్డి,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,జెడ్‌పిటిసి చంద్రకుమార్ పేర్కొన్నారు.మంగళవారం అనంత రూరల్ మండలం తాటీచెర్లలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సాఆర్‌సిపి జెండాను ఎగరవేసి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిం చారు. అనంతరం వారు గ్రామంలో పర్యటించి ప్రజలకు వైఎస్సాఆర్‌సిపి చేసిన, అందించిన పథకాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇచ్చిన హామీలను అములు చేసి విశ్వసనీయత ఏమిటో జగన్‌మోహన్‌రెడ్డి చూపారన్నారు.కుల,మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు సచివాలయ,వలంటర్లీ వ్యవస్థల ద్వారా అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్రబాబు నాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి నారాయణస్వామి, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి,సచివాలయ కన్వీనర్ రవీంద్రరరెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు ఈ. నాగేశ్వరరెడ్డి, బూత్ కన్వీనర్ రామచం ద్రా,విద్య కమిటీ చైర్మన్ చిన్న పెద్దన్న, డీలర్ ప్రకాష్‌రెడ్డి, గ్రామ పెద్దలు, గృహసారథులు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు ,వలంటర్లీ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిజిటల్ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సాఆర్‌సిపి నాయకులు

27న జరిగే మేధావుల రాష్ట్రస్థాయి సదస్సుకు తరలిరండి

ఏవిఎస్ఎస్ అధ్యక్షులు కెవి.రమణ పిలుపు

అనంతపురం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

అభివృద్ధి వికేంద్రీకరణ ఆధ్వర్యంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై ఈ నెల 27 న రాష్ట్ర స్థాయి మేధావుల సదస్సు బుధవారం అనంత నగరంలోని లలి త కళాపరిషత్‌లో నిర్వహించడం జరుగుతుందని ఏవిఎస్ఎస్ అధ్యక్షులు కెవి. రమణ తెలిపారు. ఈ సదస్సుకు సంబందించిన పోస్టర్లను మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏవిఎస్ఎస్ నాయకులు నాయకులు విడుదల చేశారు,ఈ సందర్భంగా కెవి.రమణ మాట్లాడుతూ అభివృద్ధి వికేంద్రీకరణతో పాటు రాయలసీమ అభివృద్ధి కోసం ఈ మేధావుల సదస్సును నిర్వహించడం జరుగుతుందని కావున ఈ సదస్సుకు నగర ప్రజలు,మేధావులు,మహిళాలు,రైతులు, విద్యార్థిని, విద్యార్థులు,అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డి. రాజా హోన్నూర్,ఉపాధ్యక్షులు గాజుల వెంకట సుబ్బయ్య, గంటల నారాయ ణరెడ్డి, కోశాధికారి కేపి.కుమార్, జాయింట్ సెక్రెటరీలు బండి సత్యనారాయణరెడ్డి, కృష్ణవేణీ, వైసిపి విద్యార్థి సంఘం నాయకులు చంద్రశేఖర్ యాదవ్,కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాసులు, బెస్త శ్రీనివాసులు, కుళ్లాయప్ప, జీ.చల పతి, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

మేధావుల సదస్సు పోస్టర్లును విడుదల చేస్తున్న ఏవిఎస్ఎస్ నాయకులు

.యువగళం విజయోత్సవ సభకు బయల్దేరిన అనంత తెలుగు తమ్ముళ్లు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

విజయగనం జిల్లా పొలిపల్లి లో ఈ నెల 20న నిర్వహిం చనున్న యువగళం విజయోత్స వ సభకు అనంతపురం నియో జకవర్గం నుంచి అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్‌చార్జ్ వైకుం ఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు తెలుగు తమ్ముళ్లు పెద్ద సంఖ్యలో అనం తపురం నుంచి రైలులో విజయోత్సవ సభకు తరలి వెళ్లారు. తేదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట జనవరి 27న పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. 226 రోజులపాటు పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్ర విశాఖ జిల్లాలో ఈ నెల 18న ముగించారు. పాదయాత్ర విజ యవంతమైన సందర్భంగా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు తెలిపారు. సభకు బయల్దేరి వెళ్లిన వారిలో టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మిప్రసాద్‌తోపాటు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు యూనిట్ ఇన్‌చార్జ్‌లు బూత్ ఇన్‌చార్జ్‌లు తెలుగు దేశం కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బయల్దేరారు.

ఎస్సీ హాస్టల్ పదో తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత

- దాత బి.మల్లేశును అభినందించిన జెడి మధుసూధన్‌రావు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సాంఘీక సంక్షేమ శాఖ అనంతపురం జిల్లాలోని హాస్టల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత వార్త రిపోర్టర్ బి.మల్లేష్‌ను రూ.18వేలు విలువ చేసే 500 నోట్ పుస్తకాలను మంగళవారం సాయంత్రంజిల్లా కార్యా లయ ంలో జెడి ఎస్.మధు సూధన ్రావుకు అంజదేయడం జరిగిం ది. బుధవారంలోపు జిల్లాలోని అందరి విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలను అందజేయనున్నారు. అందులో భాగంగా అనంతపు రం నగరంఓ లని ఎస్సీ బాలికల, బాలుర హాస్టలలోని పదో తరగతి విద్యార్థులకు జేడి చేతులు మీదుగా నోటు పుస్తకాలను అందజేయడం జరిగింది. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అందరు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో జెడి పదో తరగతి హాస్టల్ విద్యార్థులకు స్లిప్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నారు. స్లిప్ టెస్టులకు కావాల్సిన నోట్ పుస్తకాలను దాత బి.మల్లేసు అందజేయడం అభినందనీయమని ఆయన్ను జెడి అభినందించారు.

జెడికి పుస్తకాలు అందజేస్తున్న దాత బి.మల్లేష్

హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేస్తున్న జెడి ఎస్.మధుసూదన్‌రావు

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో హిమోగ్లోబిన్ నిర్ధారణ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో హిమోగ్లోబిన్ నిర్ధారణ పరీక్షలు మహిళ విద్యార్థులకు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో సచివాలయ ఆరోగ్య సిబ్బంది సహాయంతో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి మాట్లా డుతూ.. ప్రతి విద్యార్థిని తన హీమోగ్లోబిన్ శాతం తెలుసుకుని దానికి తగ్గట్టుగా సమత్యుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. రెడ్ రిబ్బన్ కోఆర్డినేటర్ గిరిధర్ మాట్లాడుతూ.. హీమోగ్లో బిన్ శాతం మన ఆరోగ్యాన్ని సూచిస్తుందన్నారు. మహిళ విదా ్యర్థులలో మీ మోగ్లోబిన్ శాతం ఎప్పుడూ తక్కువగా ఉంటుందని, దీనికి కారణం నెలసరి బహిస్టు, ఆహారాన్ని సరిగ్గా తీసుకోకపోవడం, హీమోగ్లోబిన్ శాతంపెం చడానికి ఆహారంలో ముఖ్యంగా ఆకుకూరలు, కూరగాయలు, బీట్‌రూట్, క్యారెట్, వేరుశనగ విత్తనాలు, బెల్లం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు ప్రసాద్, నరసింహం, శ్రీరాము లు, జ్యోతిర్మయి, వనజ, విజయలక్ష్మి, బ్రిందా, పల్లవి, విద్యార్థినీలు పాల్గొని విజయవంతం చేశారు.

హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జూనియర్ త్రో బాల్ జిల్లా జట్టుకు రాప్తాడు విద్యార్థులు ఎంపిక

రాప్తాడు,డిసెంబర్ 19 ప్రభాతవార్త

స్వరూప్, నరసింహా, అంజలి ప్రియ, భవిత, ఇందు జూనియర్ త్రో బాల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల పిడిలు బి.రాజశేఖర్‌రెడ్డి, ఎన్.కేశవమూర్తి తెలియజేశారు. వీరు ఈ నెల 20వ తేది నుంచి 22 వరకు విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి త్రోబాల్ క్రీడా పోటీలలో పాల్గొంటారని వారు తెలియజేశారు. ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సాంబశివ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎంపికైన విద్యార్థులు

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురం రూరల్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి మల్లికార్జునప్ప, ఎంఎండిఓ వై.పుల్లయ్య, పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా మండల అధికారులు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రంపేటలో వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం అధికారులు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి 15 పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 15 పథకాలు వాటీ సార్థకత ప్రజలకు తెలియజేయడమేన్నారు. ముఖ్యంగా అంగన్‌వాడి కేంద్రంలో ప్రభుత్వం కల్పించే వాటీ గూర్చి,వేద్యం, వ్యవసాయంకు కల్పిస్తున్న సంక్షేమ గూర్చి ప్రజలకు తెలియజేస్తూ ఈ పథకాలపై ప్రజల అభిప్రాయం తెలుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు నల్లప్ప, డాక్టర్లు,బిజెపి నాయకులు,సచివాలయ ఉద్యోగులు,వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు,వలంటర్లీలు,ప్రజలు,అధిక సంఖ్యలో మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

జిల్లాలో వంద మందికి పైగా టీచర్లు బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ కమీషనర్ - రిమార్క్స్ పంపాలని జిల్లా విద్యాశాఖకు ఆదేశం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వంద మందికిపైగా టీచర్లను బదిలీ చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ రెండు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. సింగల్ టీచర్ అయినా కూడా బదిలీ పోస్టింగ్ ఇవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ సారి బదిలీ పోస్టింగ్ ఉత్తర్వులను రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం నుంచి జారీ చేస్తున్నట్లు తెలిసింది.

జిల్లా విద్యాశాఖ అధికారులు కేవలం బదిలీ అయిన టీచర్లకు సంబంధించి రిమార్క్స్‌ను ఈ నెల 20వ తేదీ లోపు రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి పంపాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. ఆ విధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు సోమవారం నుంచి చర్యలు తీసుకో నున్నారు. కాగా దాదాపు నాలుగైదు నెలల క్రితం వచ్చిన టీచర్ల బదిలీ ఉత్ ర్వుల్లో చాలా మంది టీచర్లకు బదిలీ పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వకపో వడంతో వారంతా నేటికీ జిల్లా విద్యాశాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అయితే బదిలీ ఉత్తర్వులు ఉన్న టీచర్ల స్థానంలో మరొ కరిని ఏర్పాటు చేసి బదిలీ అయిన వారికి వారి స్థానంలో పోస్టింగ్ ఇవ్వాలని కూడా రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయం నుంచి జిల్లాకు స్పష్ట మైన ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. ఇటీవల బదిలీ అయిన చాలా మంది టీచర్ల పేర్లు ప్రస్తుతం వచ్చిన బదిలీ ఉత్తర్వుల్లో కూడా ఉన్నాయని తెలిసింది. వారంతా నేటికి బదిలీ పోస్టింగ్ ఉత్తర్వులు కోసం జిల్లా విద్యాశాఖ అధికారుల చుట్టూ తిరుగుతు ండటం గమనార్హం. కనీసం ఈ సారి అయినా బదిలీ అయిన టీచర్లు అందరి కీ పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చేలా జిల్లా విద్యాశాఖ అది .కారులు చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం

రాష్ట్రస్థాయికి 12 ప్రాజెక్టులు ఎంపిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

నగరంలోని రాజేంద్ర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వ ర ంలో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈప్రదర్శనలో 76 నమూనా ప్రాజెక్టులకుగాను 74 ప్రాజె క్టులు పాల్గొన్నారు. ఇందులో రాష్ట్రస్థాయికి ఎంపికైన 12 ప్రాజెక్టుల విద్యార్థు లు, గైడ్ టీచర్లకు డిఈఓ వి.నాగరాజు ప్రశంసా ప్రతాలు అందజేసి అభినంది ంచారు. ఈ నెల 28, 29 తేదీల్లో కడపలో జరిగే రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞా నిక ప్రదర్శనలో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విజేతలకు డిఇఓ సూచించారు. అలాగే ఈ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులందరికీ కూడా ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓలు శ్రీనివాసరావు, శ్రీదేవి, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ, జడ్జిలు రఘురామ, రాజశేఖర్‌రెడ్డి, హెచ్ఎం పద్మావతి, అబ్జుతుల్లా, చంద్రమౌళి, అసిస్టెంట్ ఏఎమ్ఓ మాధ వరెడ్డి, ఎన్‌సిఎస్‌సి జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ భాస్కర్‌రెడ్డి, సైన్స్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న డిఇఓ వి.నాగరాజు

ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

అనంతపురం, డిసెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి

బుక్కరాయసముద్రం మండలం పరిధిలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కవిత ఆత్మహత్య చేసుకుందని అనంతపురం రూరల్ డీఎస్పీ శివారెడ్డి తెలిపారు. బుక్కరాయసముద్రం ఇన్‌ఛార్జి సిఐ జి.రామకృష్ణారెడ్డి ఈ కేసును విచారించారని తెలిపారు. అనంతపురం డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవితను నవంబరు నెలలో వారి తల్లిదండ్రులు ప్రశాంతి మైండ్ కేర్ క్లినిక్‌లో ట్రీట్మెంట్ ఇప్పించారని అన్నారు. ఆమె మానసిక పరిస్థితి సరిగా ఉండేది కాదన్నారు. సూసైడ్ నోట్‌లో తనకు బతకాలని ఇష్టం లేదని, చదువులో వెనుకబడి పోతున్నానని, తాను ఎక్కువగా నెగిటివ్ ఓవర్ థింకింగ్ చేస్తున్నానని, ఎవరితోనూ మాట్లాడకపోలేకపోతున్నాని, తాను భూమికి భారంగా తయారు అయ్యాయని మానసిక ఆవేదనను వెలిబుచ్చిందన్నారు. సూసైడ్ నెట్‌లో కళాశాల యజమాన్యంపై గాని, సాటి విద్యార్థులపైన గాని అధ్యాప కులపైన గాని ఆరోపణలు చేయలేదన్నారు.కేసు దర్యాప్తులో భాగంగా పోస్టు మార్టం రిపోర్టు అనంతరం దర్యాప్తును ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో అనంతపురం టౌన్ డీఎస్పీ ప్రసాదరెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

విద్యుత్ మహా ధర్నాను జయప్రదం చేయండి

రాప్తాడు,

డిసెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జిలను ఉపయోగించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యా లయం ముందు నిర్వహించే విద్యుత్ మహాధర్నాను జయప్రదం చేయాలని రాప్తాడు అసెంబ్లీ ఇన్‌చార్జ్ జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, అసెంబ్లీ కో-కన్వీనర్ కాటమయ్య రావి చైతన్య కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పెంచిన టువంటి విద్యు త్ చార్జీలను తగ్గించాలని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అన్ని అసెంబ్లీ కేంద్రా లలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోంది అన్నా రు. విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రధాన హామీతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వ ం అనేక సార్లు విద్యుత్ చార్జీలు పెంచి పేదల ప్రజల మీద పెనుభారం మోపు తోందన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జీఎం. శేఖర్, ఇతర రాష్ట్ర జిల్లా నాయ కులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు మండల అధ్యక్షులు చెన్నకేశవులు, రామగిరి మండల అధ్యక్షులు శ్రీనాథ్, సికెపల్లి మండల అధ్యక్షులు శివమూర్తి, శివయ్య, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

సంక్షేమం...అభివృద్ధి....వైఎస్సాఆర్‌సిపితోనే సాధ్యం

పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే సిఎంగా జగనన్నే కొనసాగాలి - వై ఏపి నీడ్స్ జగన్‌లో ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్,

డిసెంబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు వైఎస్సాఆర్‌సిపితోనే సాధ్యమని మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లిలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సాఆర్‌సిపి జెండాను ఎగరవేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరో సారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంద న్నారు.రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా4 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి జగన్‌మోహన్‌రెడ్డి యువతకు అండగా నిలిచారన్నారు. పాద యాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అములు చేసి తన విశ్వసనీయత ఏమిటో జగన్‌మోహన్‌రెడ్డి చూపారన్నారు. కుల, మత,పార్టీలు చూడకుండా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్రబాబు నాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కె.ధనుం జయయాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాటీచెర్ల నాగేశ్వరరెడ్డి,ఉప సర్పంచ్ బండి రమాదేవి భాస్కర్, పంచాయితీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, సచివాలయ కన్వీ నర్లు,గృహసారథులు, సర్పంచులు, ఎంపి టిసిలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప్పరపల్లిలో వైఎస్సాఆర్‌సిపి జెండా ఎగరేస్తున్న నాయకులు

అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టివేత

నార్పల రూరల్,

డిసెంబర్ 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని క్రాసింగ్ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని నార్పల పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి వెంకట శివారెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ బెంగుళూరు నుండి బత్తలపల్లి మీదుగా నార్పల క్రాస్‌లో ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్, కానిస్టేబుళ్లు రాము, అనిల్, గౌసు, దేవలనాయక్, హరిలు వాహనాలు తనిఖీ చేస్తుండగా వారికి వచ్చిన సమాచారం మేరకు ఆప్రమత్తమై బత్తలపల్లి వైపు నుండి వస్తున్న షవర్లెట్ కారును పోలీసులు ఆపడంతో అందులోని వ్యక్తి పారిపోతుండగా వెంబడించి అతన్ని అదుపులోకి తీసుకుని కారు డిక్కీలోని 27 కేసులు మద్యం, దాదాపు 2592 మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుసుకున్నారన్నారు. ముఠా సభ్యులైన పుట్లూరు మండలం గరుగుచింతల పల్లికి చెందిన కాయపాటి గోవర్ధన్, యల్లనూరు మండలం చింతకాయమందకు మాంట్ల రాజు, గొడ్డుమర్రికి చెందిన గౌడూరు ఆవుల స్వాములను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కల్లూరు గ్రామానికి చెందిన మహబూబ్‌బాష పరారీలో వున్నట్లు తెలిపారు. వి

04ATP19_04ATP19.qxd 19-12-2023 PM 11:01 Page 1

మానసిక ఒత్తిడి ఉన్నా వైద్య సేవలు అందిస్తున్న తీరు అమోఘం

- అనంత చరిత్రలో సూపర్ స్పెషాలిటీది ప్రత్యేక స్థానం - వైద్యులను అభినందించిన ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మానసిక ఒత్తిడి ఉన్నా వైద్యులు అందిస్తున్న సేవలు అమోఘమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. అనంతపురం సూపర్ స్పెషాలటీ ఆసుపత్రిలో దిగ్విజయంగా నూరు యాంజియోప్లాస్టీ, 300 యాంజి యోగ్రామ్ శస్త్ర చికిత్సలు పూర్తి అయిన సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కియా సిఇఒ డాంగిలిలు కేక్ కట్ చేసి వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన వెబ్ సైట్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని వెనుకబడిన అనంతపురం వంటి ప్రాంతంలో అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నానరు. సూపర్ స్పెషాలిటీ ఆసుప్తరిలో 7 విభాగాలలో స్పెషలిస్ట్ వైద్యులతో సేవలు అందించడం జరుగు తోందన్నారు. ప్రధానంగా కార్డియాలజీ, న్యూరో సర్జరీ విభాగాలు అందుబాటులోకి రావడం వల్ల పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గతంలో తాను ఎంపిగా ఉన్న సమయంలో మెడికల్ కళాశాలకు అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మంజూరు అయిందన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో సూపర్ స్పెషాలిటీని అందుబాటులోకి తీసుకొచ్చి రోగులకు వైద్య సేవలు అందించడం జరిగింద న్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా కార్పోరేట్ రెస్పాన్సిబులిటీ కార్యక్రమాల్లో భాగంగా కియా ఆర్డిటి వంటి సంస్థలు మ ఉందుకు వచ్చి సూపర్ స్పెషాలిటీకి అవసరమైన వైద్య పరికరాలు అందించడం అభినందనీయమన్నారు. రాయలసీమలోనే అనంతపురం సూపర్ స్పెషాలిటీ మైలురాయిగా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అనంతపురం సర్వజన ఆసుపత్రిని నాడు నేడు కింద రూ.300 కోట్లతో విస్తరిస్తున్నా మన్నారు. ఆరోగ్య శ్రీ పరిధిని రూ.25 లక్షలకు పెంచడం గొప్ప కార్యక్రమం అని, పేదలు నివశించే అనంతపురం వంటి ప్రాంతాలలో ప్రజలకు ఈ పథ కం ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ సందర్భంగా వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో పలు విభాగాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ఆల్‌ద బెస్ట్ మంజులమ్మ - ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఆర్టిసి రీజనల్ చైర్మన్‌గా మరోమారు కొనసాగించిన మాల్యవంతం మంజులను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి అభినందించారు. ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ పదవి కాలం ఇటీవల ముగియడంతో తిరిగి ఆమెను తదుపరి ఉత్తర్వులు అందే వరకు రీజనల్ చైర్మన్‌గా కొనసాగాలంటూ జీవో విడుదలైంది. దీంతో మంగళవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి తన పదవీ కాలం పొడిగింపునకు కృషిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆల్‌ది బెస్ట్ మంజుళమ్మ జిల్లాప్రజలకు ఆర్టిసి ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కార్పోరేటర్లు సాకే చంద్రలేఖ, కమల్‌భూషణ్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీదేవి, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్‌ఫీరా, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గౌస్‌బేగ్, వైసీపీ నేతలు కృష్ణం రఘు, రామయ్య, కుళ్లాయి స్వామి, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనంతను సన్మానిస్తున్న ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్య వంతం మంజుళ

ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించండి

- ఎలక్టోరల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి

పుట్టపర్తి, డిసెంబర్ 19, ప్రభాతవార్త

యువ భావి ఓటర్లకు ఓటు నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎలక్టోరల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి పట్టణంలోని ప్రశాంతి గ్రాంలో 107 పోలింగ్ కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహశీల్దార్ నవీన్‌కుమార్ తదితరులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ, జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరినీ ఓటరుగా గుర్తించడం జరుగుతుంద న్నారు. ఈ పోలింగ్ కేంద్రం నందు నూతన ఓటర్లుగా రాహుల్, కుళ్ళాయప్ప, యోగేశ్వర్‌లను నమోదుపై ఫారం-6 ఎలా భర్తీ చేశారు? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫారం-7 ఇటీవల మరణించిన వీరాంజనేయమ్మ ఓటును ఎలా తొలగించారు, ఫారం-8 పేరులలో మార్పులు చేర్పులు 10వ తరగతి సర్టిఫికెట్‌ను అర్హతగా గుర్తించి క్షుణ్ణంగా పరిశీలించి పంచనామా నిర్వహించి ఓటర్ మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టాలని సూచించారు. ఎక్కడా కూడా బలవంతంగా ఓట్లు తొలగించ రాదని, బిఎల్‌ఓలను ఆదేశిం చారు. చనిపోయిన, లేదా నియోజకవర్గాన్ని విడిచి పెట్టిన వ్యక్తులకు సంబంధించిన ఎంట్రీలను క్షుణ్ణంగా పరిశీలించి ఓటర్లను తొలగించాలని తెలిపారు. పేర్లు చేర్చడం, అభ్యంతరాలు క్లెమములను జాగ్రత్తగా పరిశీలించి తొలగించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ని కల డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

107 పోలింగ్ బూత్‌లో మార్పులు, చేర్పులను పరిశీలిస్తున్న ఎలక్టోరల్ అబ్జర్వర్ డి.మురళీధర్ రెడ్డి

పోలీసు సిబ్బందికి మానసిక శారీరక ఒత్తిడి తగ్గించుట కోసమే క్రీడలు

కమాండెంట్ గంగాధర్ రావు ఐసిఎస్

బుక్కరాయసముద్రం డిశంబర్ 19 ప్రభాతవార్త

పోలీసులు విధినిర్వహణలో వారికి కేటాయించిన డ్యూటీలను క్రమం తప్పకుండ క్రమశిక్షణతో ఎంతో ఓర్పు సహనంతో డ్యూటీలను నిర్వర్తిస్తారు.అలాంటి వారికి పని ఒత్తిడి నుండి తగ్గించుటకు క్రీడలు ఎంతో ఉల్లాసాన్ని ఇస్తాయని ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు 14వ బెటాలియన్ కమాండెంట్ ఆర్.గంగాధర్‌రావు ఐపిఎస్ అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జంతులూరు గ్రామ సమీపంలో ఉన్న 14వ బెటాలియన్‌ల్లో పోలీసుసిబ్బందికి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅథితిగ హాజరైనారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ పోలీసు సిబ్బందికి మానసిక శారీరక ఒత్తిడి తగ్గించటం కోసం వారికి ప్రతి సంవత్సరం పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి 19 నుండి 21వరకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగును ఇందులో గెలుపొందిన వారికి 21న బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి వారితో పాటు అడిషనల్ కమాండెంట్ నాగేశ్వరప్ప,ఎస్‌కెయు ప్రొఫెసర్ కొమ్మ వేణుగోపాల్‌రావు,డిఎస్‌పిలు రమణ మూర్తి,దామోదర్,కెఎంవి ప్రాజెక్టు మేనేజర్ ధనుంజయరావు,సెంట్రల్ యూనివర్సిటీ సిపిడబ్ల్యూ శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రాము,నాగేంద్ర,లోకేశ్వరనాయుడు, రామరావు,కృష్ణనాయక్, ఆర్‌యస్‌ఐలు, ఆఫీసర్స్ సిబ్బంది,అసోసియేషన్ అధ్యక్షులు పెద్దయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న కమాండెంట్ గంగాధర్‌రావు

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కమాండెంట్

నీటి విడుదలకు అడ్డంకి నీవు కాదా.. పయ్యావుల కేశవ్..

మొదటిపేజి తరువాయి.... పూరితమైన రాజకీయాలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెండు గంటలసేపు టిడిపి నేతలను కాలుపై లేకుండా చేస్తే ఆయకట్టు రైతులకు పంటలు ఎండిపోకుండా నీటిని అందిస్తామని స్పష్టం చేశారు. వేలాది ఎకరాల్లో రైతులు మిర్చి పంట సాగు చేశారని, తీరా పంట చేతికి వచ్చే సమయంలో నీటిని అందకుండా పయ్యావుల కేశవ్ తన స్వార్థం కుట్రలు చేస్తున్నారని విమర్శలు చేశారవు. నాలుగున్న ఏళ్లపాటు గెలిపించిన ఉరవకొండ ప్రజలకు అందుబాటులో లేని పయ్యావుల కేశవ్ తీరా ఎన్నికల సమయంలో బయటికి వచ్చి నీచ రాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు. పయ్యావుల కేశవ్‌కు నీటి లె క్కలు ఏమి తెలుసునని ప్రశ్నించారు. లెక్కలు తెలియకుండా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నీటిని తీసుకెళ్లారని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే మన జిల్లాకు సంబంధించిన నీటి వాటాను వాడుకున్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తాము గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ఎలాంటి రాజకీయాలు చేయకుండా నాడు సహకరించామన్నారు. నేడుఅందుకు భిన్నంగా పయ్యావుల కేశవ్ నీటి డ్రామాలు చేయడం నీచమైన రాజకీయం అన్నారు. ఇప్పటికైనా పయ్యావుల కేశవ్ రాజకీయ డ్రామాలు మాని పూర్తిగా సహకరిస్తే పంటలు ఎండిపోకుండా రైతాంగాన్ని ఆదుకునేందుకు దోహద పడుతుందని ఆయన సూచించారు.

నూతన సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నంబులపూలకుంట, డిసెంబర్ 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెడబల్లి రోడ్డు నుండి చీమలచెరువు పల్లి వరకు రూ. 142లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుండి నిర్మాణానికి నోచుకో నటువంటి రోడ్డును ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నంబులపూలకుంట - పెడబల్లి రోడ్డు నుండి చీమలచెరువుపల్లి వరకు రూ. 142 లక్షలతో నిర్మించుకున్నామన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత 100 సంవత్సరాలు మన్నిక కలిగిన రోడ్లను నియోజకవర్గ వ్యాప్తంగా 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్లను వేసుకోగలిగామన్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఉపాధి హామీ పథకం, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, ఈఏపిల నిధులతో దాదాపు రూ. కోటి రూపాయలకు పైగా ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. గత 30 సంవత్సరాలలో వేయనటువంటి రోడ్లను కదిరి నియోజకవర్గంలో వేసి చూపించామన్నారు. జగన న్న ప్రభుత్వంలో గడిచిన నాలు గున్నర సంవత్సరాల కాలం లోనే ఇంత పెద్ద ఎత్తున అభ వృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందా మన్నారు. వీటన్నిటినీ చూసి ఓర్వలేని చంద్ర బాబునాయుడు మరియు వారి దుష్టచతుష్టవం జగనన్నపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని, వీటిని ప్రజలు తప్పికొట్టి రాబోవు 2024 ఎన్నికలలో జగనన్న లక్ష్యమైన 175 స్థానాలను గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, మండల కన్వీనర్లు, జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు, సోషిల్ మీడి యా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నూతన సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నూతన సంవత్సర (2024) పిజెఆర్ ట్రస్టు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన నారా చంద్రబాబునాయుడు

మొదటిపేజి తరువాయి.... క్యాలెండర్‌లను ఏర్పాటు చేశామన్నారు. బాబు చేసిన అభివృద్ధిలో భాగంగా అనంతపురం డిస్ట్రిక్ట్-కియా, కర్నూల్ డిస్ట్రిక్ట్ ఎయిర్పోర్ట్ అండ్ సోలార్ ప్లాంట్, చిత్తూరు -శ్రీసిటీ, అమరావతి రాజధాని, పశ్చిమగోదావరి డిస్ట్రిక్ట్-పోలవరం ప్రాజెక్టు, హైదరాబాద్-హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఔటర్‌రింగ్‌రోడ్డు, ఫార్మర్స్-ఇరిగేషన్ సిస్టం డ్రిప్ స్ప్రింక్లర్స్, వృద్ధాప్య పింఛన్ రూ.200 నుంచి 2వేలు, ఎంప్లాయర్స్-పిఆర్‌సి ఫిట్‌మెంట్ 43 శాతం ఇచ్చిన ఘనత, ఎస్సీ, ఎస్టీలకు అంట్రైనెడ్ డిఎస్సీ నోటిఫికేషన్, ముస్లిం-షాదిఖానా నిర్మాణాలు, మహిళలు-డ్వాక్రా సంఘాలు నిర్మాణం టిడ్కో ఇల్లు, ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్‌లో భోజనం ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేసిన ఘటన నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇస్తున్న హామీలు ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతాయన్నారు. గత 14 సంవత్సరాల నుంచి చేసిన సేవా కార్యక్రమాలు క్యాలెండర్‌లో రూపొందించామన్నారు. పిజెఆర్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరించడం నాకు చాలా సంతోష:గా ఉంది అన్నారు. 2024లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు.

ప్రభుత్వానికి అంగన్‌వాడీ మహిళలు శాపం తప్పదు

మొదటిపేజి తరువాయి.... ఏవైనా వస్తువులు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ఆమె ప్రశ్నించారు. చాలా గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలపై ఆధారపడి ఎంతో మంది పిల్లలు పేదలు ఉన్నారని, ప్రస్తుతం వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఇవన్నీ జగన్‌మోహన్‌రెడ్డి కళ్లకు కనిపిం చడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల సమస్యలను రేపు జరగనున్న యువగళం ముగింపు సభలో చంద్రబాబు, లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని పరిటాల సునీత హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ ఆయాలు పాల్గొన్నారు.

16వవార్డులో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని 16వ వార్డులో మంగళవారం రెండవ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో పర్యటిస్తూ ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించడంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసు కోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపిని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ఓటర్ల జాబితా స్పష్టంగా ఉండాలి

హిందూపురం టౌన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

ఓటరు జాబితాలో క్లెయిమ్స్, అభ్యంతరాలను తొంద రగా క్షేత్రస్థాయిలో పరిశీలించి స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పన చేయాలని సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హిందూపురం తహశీల్దార్ కార్యాలయంలో వివిధ మండలాల అధికారులతో, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఒకే వ్యక్తికి రెండు మూడు వున్న ఓట్లను ఏది కావాలో నిర్ణయించుకుని మిగిలిన వాటిన బూత్‌స్థాయి అధికారుల ద్వారా తొలగించడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని సెక్టార్ ఆఫీసర్లుగా హిందూపురం అసెంబ్లీ నియోజ కవర్గానికి 32 మందిని నియమించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈవి ఎం డిస్ట్రిబ్యూ షన్ కౌంటర్, స్ట్రాంగ్ రూమ్ కొరకు ఎంజిఎం పాఠశాల లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్ కుమార్, డిఎస్‌పి కంజాక్షన్, హిందూపురం తహశీల్దార్ స్వర్ణలత, 1వ పట్టణ సిఐ శ్రీనివాసులు, చిలమత్తూరు తహశీల్దార్ నాగరాజు, లేపాక్షి తహశీల్దార్ బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ చేతన్

ప్రత్యేక ఓటరు జాబితా రూపొందించాలి

మొదటిపేజి తరువాయి.... కన్నా అధికంగా తొలగింపులు, 4 శాతం కన్నా అధికంగా చేర్పులు వుంటే అవి సరైనవిగా వున్నాయా లేదా అనేది పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. 26వతేదీ నాటికి క్లెయిమ్స్, అభ్యంతరాలను డిస్పోజ్ చేయాలన్నారు. బిఎల్‌ఒలు ఇంటింటికి వెళ్లి వ్యక్తిగతంగా దరఖాస్తులను పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు కూడా జాగ్రత్తగా చేపట్టాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ నుండి ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిని కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

దరఖాస్తులను ర్యాండమ్‌గా పరిశీలన చేశాం - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఫామ్-6,7,8 దరఖాస్తులను ర్యాండమ్‌గా పరిశీలన చేశామన్నారు. మళ్లీ మరోసారి దరఖాస్తులను క్రాస్ చెక్ చేస్తామన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఎపిక్ కార్డుల జనరేషన్ ఎప్పటికప్పుడు చేస్తున్నామన్నారు. ప్రధాని ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు బల్క్‌గా వస్తున్న దరఖాస్తులు తీసుకోవడం లేదన్నారు. జిల్లాలో రెండు కిలోమీటర్లలోపునానే పోలింగ్ స్టేషన్లు వుండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఈఆర్‌ఒలు గ్రంధి వెంకటేష్, రాణి, సుష్మిత, సి.శ్రీనివాసులురెడ్డి, సుధారాణి, కరుణకుమారి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరమ్మ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వనాథ్, తహశీల్దార్లు బాలకిషన్, శ్రీధర్‌మూర్తి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ భాస్కర్, డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, బిఎల్‌ఒలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి నివేదిక పంపుతానని కలెక్టర్ హామీ

- ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబర్ 19 ప్రభాతవార్త

గుంతకల్లు బ్రాంచి కెనాల్‌కు హంద్రీనీవా నీటిని మళ్లించాల్సిన అవసరం, రైతులు చేస్తున్న ఆందోళన విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపుతానని జిల్లా కలెక్టర్ గౌతమి చెప్పారని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ తెలిపారు. అనంతపురం -బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదా రిపై బైటాయించిన ఎమ్మెల్యేను పోలీసులు బలవంతంగా అరెస్టుచేసి స్వగ్రామం పెద్ద కౌకుంట్లకు తరలించగా ఆయన కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. జీబీసీ కింద 26వేల ఎకరాల్లో మిరప తదితర పంటలు సాగులో ఉన్నాయని పంటలు చేతికందాలంటే వెంటనే హంద్రీనీవా నీటిని మళ్లించాల్సిన అవసరం ఉందని లేకుంటే 300 కోట్ల రూపాయల మేర పంట నష్టం జరిగి రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతారని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన కలెక్టర్ నివేదిక పంపేందుకు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విలేఖరులకు తెలిపారు.

ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఘనత

విద్యార్థులతో పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాల యజమాన్యం

అనంతపురం, డిసెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి

ఈ నెల 14, 15, 16వ తేదీలలో గవర్నమెంట్ పాలిటెక్నిక్, అనంతపురంలో 26వ ఇంటర్ పాలిటెన్నిక్ స్పో ర్ట్, గేమ్స్ రీజినల్ మీట్ జరిగింది. ఈ మీట్‌లో పివికెకె ఐటి పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్ మాట్లాడుతూ రీజినల్ మీట్‌లో సుమారు 10 ప్రభుత్వ కళాశాలలు, నాలుగు ప్రయివేటు పాలిటెక్నిక్ కళాశాలలు పాల్గొన్నాయని అన్నారు. అందులో నిర్వహించిన వాలీబాల్ 100 మీటర్స్ రన్నింగ్, షాట్‌పుట్, డిస్క్ త్రో విభాగాలలో పివికెకె ఐటి డిప్లమా కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని అన్నారు. చదువుతో పాటు క్రీడలు కూడా సమానంగా ప్రాధాన ఇస్తున్నామని, అందులో భాగంగానే క్రీడలకు సంబం ధించి కళాశాలలో ఎన్నో రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరరల్ పల్లె సింధూరరెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీనివాసులురెడ్డి, యజమాన్య ప్రతినిధి కె.శ్రీకాంత్‌రెడ్డి, పాలిటెక్నిక్ కళాశాల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ దూడ్‌పీర్, తదితరులు పాల్గొన్నారు.

సాగు నీటికై కదం తొక్కిన రైతులు..!

అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి దిగ్బంధనం దృశ్యం

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న అర్బన్, రూరల్ సీఐలు యం.తిమ్మయ్య, జి.ప్రవీన్‌కుమార్

ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అరెస్టుకు యత్నిస్తున్న డీఎస్పీ యు.నరసింగప్ప

మొదటిపేజి తరువాయి.... వెళుతోందని అందులో వాటా అడగటం తప్పని డిస్ట్రిబ్యూటరీకు 150 క్యూసెక్కులు నీటిని ఇచ్చి అందులో 100 క్యూసె క్కులు జీబీసీకు మళ్లించవచ్చన్నారు. ఇందుకు తనకు అనుమతులిస్తే సొంత డబ్బులు ఖర్చుపెట్టైనా ఆయకట్టుకు నీరిచ్చి చూపుతానన్నారు. లేదా మేమే నీళ్లిస్తాం నీవు రావొద్దంటే 20 రోజులు తాను బయటకు కూడా రానేరానన్నారు. పయ్యావుల కేశవ్‌కు సంబంధించిన ఓట్లు తొలగించమని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి జిల్లా అధికారుల వద్దకు వెళతారుగాని నీరిమ్మని వెళ్లరని ఇప్పటి వరకు జీబీసీ అధికారులు నీరు కావాలని హంద్రీనీవా అధికారులకు కనీసం లేఖ కూడా రాయలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, పాల్తూరు మారయ్య, నూతేటి వెంకటేష్, వి.సుంకరత్నమ్మ, మోపిడి గోవిందు, దేవినేని పురుషోత్తం, యర్రగుంట్ల వెంకటేష్, నెట్టం రాంబాబు, ప్యారం కేశవానంద, చాబాల ఎర్రిస్వామి, బెలుగుప్ప మల్లికార్జున, తిప్పయ్య, గడేకల్లు భీమలింగప్ప, చంద్రబోస్, నాగేంద్ర, జనసేన నాయకులు గౌతమ్, కేశవ, సీపీఐ నాయకులు కేశవరెడ్డి, మల్లికార్జున, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి భవన నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఆసుపత్రిపాలెంలో నూతనంగా చేపడుతున్న వంద పడకల ప్రభుత్వాస